ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267

**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 022 మంగళవారం 28-07-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

# వరంగల్ విద్యా అభివృద్ధిపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల కు డిజిటల్, భౌతిక మౌలిక వసతుల కల్పనపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. సమగ్ర శిక్ష పథకం అమలు, డిజిటల్ విద్య విస్తరణ, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, కేంద్ర నిధుల కేటాయింపులపై సమగ్ర వివరాలు కోరారు. గత కొంతకాలంగా వరంగల్‌లో ప్రభుత్వ విద్య బలోపేతం, ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల పెంపు అంశాలను నిరంతరం పార్లమెంట్‌లో ప్రస్తావిస్తున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తాజాగా డిజిటల్ విద్యా మౌలిక వసతు లపై కేంద్రాన్ని ప్రశ్నించారు. తెలంగాణతో పాటు వరంగల్ జిల్లాకు గత ఐదేళ్లలో కేంద్రం నుంచి అందిన సహాయం, చేపట్టిన పనులు, విద్యార్థులకు కలిగిన ప్రయోజనాల వివరాలను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు..

సమగ్ర శిక్ష పథకం కింద దేశవ్యాప్తంగా పీఎం ఈ-విద్య, దీక్ష, ఐసీటీ ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌ల ద్వారా సాంకేతిక ఆధారిత బోధనను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాల వార్షిక కార్యాచరణ ప్రణాళికల మేరకు కేంద్రం ఆర్థిక సహాయం అంది స్తోందని పేర్కొన్నారు. తెలంగా ణకు గత ఐదేళ్లుగా డిజిటల్ విద్యా వసతుల అభివృద్ధికి గణనీయమైన మద్దతు లభించిందని కేంద్రం వెల్లడిం చింది. 2025-26 విద్యా సంవత్సరంలో రాష్ట్రానికి 1,242 ఐసీటీ ల్యాబ్‌లు, 2,036 స్మార్ట్ క్లాస్‌రూమ్‌లకు ఆమోదం లభించగా,ఇందుకు రూ.108. 98 కోట్ల మేర నిధులు మంజూ రు చేసినట్లు పేర్కొంది. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్‌లో ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. పార్లమెంట్ వేదికగా వరంగల్ అవసరాలను నిరంతరం కేంద్రం దృష్టికి తీసుకెళ్తున్నానని, విద్య, మౌలిక వసతులు, డిజిటల్ సదుపాయాల విషయంలో మరిన్ని నిధులు, ప్రాజెక్టులు సాధించేందుకు తన కృషి కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్య మైన విద్య అందుబాటు లోకి రావాలంటే డిజిటల్ వసతులు, ల్యాబ్‌లు, స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు అత్యంత కీలకమని పేర్కొ న్నారు. అందుకు కేంద్రం మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. వరంగల్‌ను విద్యా రంగంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు తాము కట్టు బడి ఉన్నామని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

# ప్రజాపాలనలో అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలి : ఎమ్మెల్యే నాయిని



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

వరంగల్ పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని 31వ డివిజన్ శాయంపేట చౌరస్తా మరియు వాసవి కాలనీలో సుమారు రూ. 1.12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉ ద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లా డుతూ ప్రజాపాలనలో పట్టణం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలని, ప్రస్తుతం జరుగుతున్న అభి వృద్ధి పనులను గత పరిస్థితు లతో పోల్చి బేరీజు వేసుకోవా లని సూచించారు. గతంలో పట్టణ ప్రాంతాల్లో కూడా అనేక కాలనీలు గ్రామీణ వాతావర ణాన్ని తలపించే పరిస్థితుల్లో ఉండేవని,రోడ్లు లేక, డ్రైనేజీలు లేక, ప్రాథమిక సౌకర్యాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిని ప్రతి గల్లీకి, ప్రతి కాలనీకి తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. స్లమ్ ఏరియాలు, ఎస్సీ కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలు అనే తేడా లేకుండా ప్రతి ప్రాంతంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తు న్నామని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కాజీపేట, సోమిడి, గొపాలపురం,శాయంపేట, దీన్‌దయాళ్ నగర్, సమ్మయ్య నగర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటికే రోడ్లు, డ్రైనేజీలు మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు విస్తృతంగా జరుగుతున్నా యని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని అన్నారు.

ప్రజలు ఏ రాజకీయ పార్టీకి ఓటు వేసినా, ఏ సామాజిక వర్గానికి చెందిన వారైనా అభివృద్ధి విషయంలో అందరూ సమానమేనని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కాలనీకి, ప్రతి వార్డుకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గతంలో స్మార్ట్ సిటీ నిధులు వచ్చినప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగిం చలేకపోయిన దురదృష్టకర పరిస్థితులు ఈ నగరం చూసిందని ఎమ్మెల్యే అన్నారు. ఆ నిధులను సమర్థవంతంగా వినియోగించి ఉంటే వరంగల్ నగరం మరింత అభివృద్ధి సాధించేదని పేర్కొన్నారు. ప్రస్తుతం మాత్రం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సమన్వ యంతో పనిచేస్తూ ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఖర్చు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వర్షాకాలం వంటి క్లిష్ట పరిస్థితు ల్లో కూడా నిధులను సాధించి, అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం సులభం కాదని, అయినప్పటికీ ప్రజల అవస రాలను దృష్టిలో పెట్టుకుని నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని, రాజకీయాలకు అతీతంగా పట్టణ పురోగతికి సహకరిం చాలని ఆయన పిలుపు నిచ్చారు.

# సిలెండర్ల డెలివరీపై అదనపు చార్జీల భారం..

## అదనపు చార్జీల వసూళ్లపై పలు విమర్శలు..

## పట్టించుకోని పౌర సరఫరా శాఖ అధికారులు..

**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ లోని మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాలలో గల గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీలు సరఫరా చేస్తున్న గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో రసీదు పై ఉన్న చార్జీల కంటే అదనంగా చార్జీలు వసూళ్లు చేయడంపై గ్యాస్ వినియోగదారుల నుండి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గ్రామాలలో గ్యాస్ సిలిండర్ డెలివరీ చెసే సమయంలో డెలివరీ బాయ్ లు రసీదు పై ఉన్న చార్జీల కంటే అదనంగా 30 రూపాయల నుండి 50 రూపాయల వరకు అదనంగా వసూళ్లకు పాల్పడుతున్న సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల గ్యాస్ ఏజెన్సీలకు దేవుడు ఇచ్చిన ఓ వరంలా మారింది. గ్యాస్ ఏజెన్సీల నుండి ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ వినియగాధారులకు గ్యాస్ సిలిండర్లు ఉ చితంగా డెలివరీ చేయాలనే ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి గ్యాస్ ఏజెన్సీలు డెలివరీ బాయ్ లతో అదనంగా వసూళ్లకు పాల్పడుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులు స్పందించి గ్యాస్ ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకోవాలని గ్యాస్ సిలిండర్ల వినియోగదారులు కోరుతున్నారు. ఈ విషయమై జగిత్యాల జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి జితేందర్ రెడ్డిని ఫోన్ ద్వారా సీనియర్ జర్నలిస్ట్ గూడ రమేష్ వివరణ కోరగా ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ సిలిండర్లు వినియోగదారులకు గ్యాస్ ఏజెన్సీలు ఉచితంగా డెలివరీ చేస్తారని,



సిలిండర్ల డెలివరీ సమయంలో రసీదుపై ఉన్న నిర్ణీత చార్జీలు మాత్రమే చెల్లించాలని, అదనపు ఛార్జీలు వసూళ్లు చేస్తే తమకు పిర్యాదు చేస్తే చార్జీలు వసూళ్లు చేస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# త్రయోదశి పురస్కరించుకుని రుద్రేశ్వరునికి అఘోర పాశుపత రుద్రాభిషేకం..

## గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ


**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

రుద్రేశ్వర స్వామి వేయి స్తంభా ల దేవాలయం శివ ప్రీతికరమైన సోమవారం త్రయోదశి పురస్క రించుకొని రుద్రేశ్వరునికి అఘోర పాశుపత రుద్రాభిషేకం నిర్వర్తించి సామూహిక రుద్రాభిషేకాల అనంతరం.. ప్రకృతి సహజమైన వృక్షాల దగ్గర హైదరాబాద్ నుంచి కమ్మ సేవా సంఘం మహిళలు పూర్ణిమ, దీప్తి, ఆధ్వర్యంలో రైతులు పడుతున్న బాధలను ఆ పరమేశ్వరుడు ఆలకించా లని, వర్ష ఋతువు సమీపి స్తున్న తరుణంలో గాలి, వాన, నీరు, మేఘాలు వర్షించి నాగలి దున్ని పంటలు వేయడానికి సమాయుక్తమై తున్న రైతుల ఆవేదనను ఆ పరమేశ్వరుడు ఆలకించి వర్షాలు కురవాలని.. మూడు రోజులపాటు దేవాల యంలో వర్షాల కొరకు వరుణ పారాయణలు రష్యా శృంగా పారాయణములు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 12 దేవాలయాల్లో వరుణ హోమాలు యాగాలు నిర్వర్తిం చడం జరిగిందని, దానివల్ల ఫలితాలు కూడా శీఘ్రంగా వస్తాయని భక్తుల ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలకు గ్రామీణ ప్రాంతంలో నుంచి వచ్చిన భక్తులకు అన్నదానం



అన్న ప్రసాదన్న వితరణ 500 మందికి వితరణ చేశారు.. భక్తులందరూ కూడా అన్న దాతలు చల్లగా ఉండా లని దీవిస్తూ ప్రార్థించడం జరిగినది.. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, ఆలయ కార్య నిర్వహణ అధికారి డి అనిల్ కుమార్, రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు జ్యోతి, మాధవి, పల్లవి బైరీ రజిత, ఆలయ సిబ్బంది మధుకర్, రామకృష్ణ, సుధాకర్ భక్తులకు సేవలు అందించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏపీజే అబ్దుల్ అబ్దుల్ కలాం గారి సేవలకు వందనం..



**ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్**

భారతదేశానికి మాజీ రాష్ట్ర పతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారు అందించిన సేవలు చాలా చిరస్మర ణీయమని, స్ఫూర్తిదాయక మని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. కలాం గారి వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కొత్తపల్లి నుండి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల లో నిర్వహించిన ప్రత్యేక వేడుకకు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారం భానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కలాం గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవ లను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనే జ్మెంట్ శిలాంగ్లో విద్యార్థు లకు ఉపన్యాసం ఇస్తున్న సమయంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై చని పోవడం చాలా విచారకర మని తెలిపారు. మన దేశ అభివృద్ధిలో వారు కీలక పాత్ర పోషించారని, అంత రిక్ష రక్షణ రంగాల అభివృద్ధి కి విశేష సేవలు అందించిన మహనీయుడని గుర్తు చేశారు. ప్రోఖ్రాన్-2 అణు పరీక్షల్లో కీలక బాధ్యత నిర్వహించారు. మరి సేవ లను దృష్టిలో పెట్టుకొని భారతదేశ ప్రభుత్వం వారిని "భారతరత్న"తో సత్కరించ డం వారి మరి ప్రతిభ పట్టం కట్టినట్ల ని కొనియాడారు. కలాం గారిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని మరియు వారి యొక్క ఆలో చనలను అమలు చేయాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. వారి యొక్క వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి, రెండు నిమిషాలు పాటు మౌనం పాటించి వారికి నివాళి అర్పించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ తైక్వాండో ఛాంపియన్ షిప్‌లో పథకాలు సాధించిన చింతం ఆద్య.. ఆద్యకు పలువురు అభినందనలు..

**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్, హంటర్ రోడ్ బ్రాంచ్ కి చెందిన 6వ తరగతి విద్యార్థిని చింతం ఆద్య, 2026 జూలై 25, 26 తేదీలలో బెంగళూరులో నిర్వహించిన సౌత్ జోన్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ -- 2026లో విశేష ప్రతిభ కనబరిచి ఒక బంగారు పతకం ( గోల్డ్ మెడల్) మరియు ఒక వెండి పతకం ( సిల్వర్ మెడల్ ) సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు, కోచ్‌కు .చింతం ఆద్య తల్లిదండ్రులు చింతం సునీల్ కుమార్, ప్రవళిక. లకు గర్వకారణంగా నిలిచింది అని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థిని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షులు బొలి శెట్టి కమలాకర్ , ఉపాధ్యక్షులు మండల నరసింహ రాములు ప్రధాన కార్యదర్శి పాకాల రవి, మిత్ర పరపతి సంఘం కమిటీ, వీరభద్ర పరపతి సంఘం, జనతా పరపతి సంఘం, వినాయక పరపతి సంఘం, జై హనుమాన్ పరపతి సంఘం మరియు సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘం అధ్యక్ష కార్యదర్శులు అభినందనలు తెలిపారు, ఆద్య తైక్వాండో కోచ్ నవీన్



హృదయపూర్వకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరెన్నో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఉద్యమకారులను వెంటనే గుర్తించి ఆదుకోవాలి..

## జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ డిమాండ్



**మల్హార్, ప్రత్యక్ష సాక్షి**

మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్ అధ్యక్షతన ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టియూఎఫ్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ముడితనపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యమకారుల గుర్తింపు కమిటీ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం వచ్చి సమయం గడుస్తున్నా ఇంకా కమిటీలతోనే కాలం వెళ్లదీయడం ఏంటని ప్రశ్నించిన ఆయన, దశాబ్దంన్నర పాటు తమ వృత్తులు, వ్యాపారాలు, కుటుంబాలను పక్కన పెట్టి తెలంగాణ కోసం అంకితమైన ఉద్యమకారులు నేడు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలోనే బలమైన ఉద్యమంగా సాగిన తెలంగాణలో, ఇతర రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, జార్ఖండ్ తరహాలోనే ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని, వారికి తక్షణమే సంక్షేమ పథకాలు, పెన్షన్లు, హెల్త్ కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం వచ్చి 10 ఏళు దాటినా కనీస గుర్తింపు లేకపోవడం దౌర్భాగ్యమని, ఇకనైనా కేకే కమిటీ సూచనలు, సలహాల పేరుతో కాలయాపన చేయకుండా త్వరితగతిన ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు షేక్ చాంద్ పాష, చొప్పరి రాజు, కోట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో నాణ్యమైన విత్తనాలు..

**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 29 వరకు జరిగే ఈ మేళాలో రైతులు నాణ్యమైన విత్తనాలు పొందడంతో పాటు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని ఏవో రాజ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, సర్పంచ్ గోపి, విండో చైర్మన్ జిల్లాల పవన్, రైతులు పాల్గొన్నారు.



# జలసిరి' పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీఓ క్రాంతి కుమార్..




**మల్హార్, ప్రత్యక్ష సాక్షి**

ఎల్నినో ప్రభావంతో వర్షాలు లేని పరిస్థితులను తట్టుకునేలా ప్రతి గ్రామ పంచాయతీలో 'జలసిరి' కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎంపీడీఓ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఈ కార్యక్రమ పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..విబీజిరాంజీ లో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పంట పొలంలో పంట కుంట, ఊట కుంటలు, మరియు బోరుబావుల రీఛార్జ్ కుంటలను నిర్మించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీవో మల్లికార్జున్ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదు : డాక్టర్ అనిత రెడ్డి



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనిత రెడ్డి,సోమవారం హన్మకొండ రెడ్ క్రాస్ ఆవరణలోని సీనియర్ సిటిజన్స్ ప్రణామ్ డే కేర్ సెంటర్ ను సందర్శించి సీనియర్ సిటిజన్స్ బాగోగు లు ,అక్కడ ఇస్తున్న వసతులు, సమస్యలు అడిగి తెలుసు కున్నారు, అలాగే సీనియర్ సిటిజన్స్ లైబ్రరీ కోసం డాక్టర్ అనిత రెడ్డి పుస్తకాలు అందిం చారు, ప్రతి వారిని ఆత్మీయంగా పలకరించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రణామ్ సెంటర్స్, సౌకర్యాలు వినియోగించు కోవాలని, సమస్యలు ఉంటే తెలియ పరచవచ్చని అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ 2007 మరియు రూల్స్ 2011 గురించి మాట్లాడు తూ వయో వృద్దులకు వరం ట్రిబ్యునల్ బెంచ్ అని వయో వృద్దులకు ఏ సమస్యలు లేదా వేధింపులకు గురైనా ట్రిబ్యునల్ బెంచ్ ని సంప్రదించాలని వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని డాక్టర్ అనిత రెడ్డి అన్నారు వయో వృద్దులను వేదిస్తే కటిన చర్యలు తీసుకో బడతాయని అన్నారు , బ్రతికి ఉండగా పిల్లలకు పూర్తిగా ఆస్తులన్నీ పంచకూడదని తమ అవసరాలకు ఉంచు కోవాలని తదనంతరం చెందేలా విల్లు రాయాలని అన్నారు. వృద్ధుల ను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనం అన్నారు, తల్లి దండ్రులను ప్రేమించని వారు, ఇబ్బంది పెట్టే వారు ఎంతటి కోటీశ్వరులైన దరిద్రులతో సమానం అని అన్నారు. ఏదిఏమైనా తల్లి దండ్రుల బాధ్యత పిల్లలదేనని మరువ కూడదని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత రెడ్డి, వయో వృద్దులు, ప్రణామ్ సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు..

# తెలంగాణ ఉద్యమకారులుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి..

## జిలా అధ్యక్షుడు కొలుగూరు విజయ్ కుమార్




**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఆదేశం మేరకు మంచిర్యాల జిల్లా కమిటీ మందమర్రి పట్టణ కోర్ కమిటీ మండల కోర్ కమిటీ సభ్యులందరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ పథకాలు ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ద్వారా కాల యాపన జరగకుండా అమలు చేయాలని తెలంగాణ,ఉద్యమకారులను మూడు కేటగిరీలుగా విభజించాలని 1969 సంవత్సరం నుంచి 2014 వరకు చనిపోయిన లేదా దివ్యాంగులుగా మారిన వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అమలు చేయుట రెండవ కేటగిరిలో 2001వ సంవత్సరము నుండి 2009వ సంవత్సరం వరకు పనిచేసిన కవులు గాయకులు,ఉద్యమకారులను గుర్తించుట సంక్షేమ పథకాల అమలు చేయాలి3,వ క్యాటగిరిలో 2009వ సంవత్సరం తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో 2014 సంవత్సరం వరకు పనిచేసిన సకలజనుల సంఘాల ఉద్యమకారులను గుర్తించుట సంక్షేమ పథకాలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంచిర్యాల జిల్లా కమిటీ అధ్యక్షులు కొలుగూరి విజయకుమార్ మడిపెల్లి వెంకటేశం గౌడ, పట్టణ మండల కోర్ కమిటీ సభ్యులు నామని ముత్తయ్య మొయ్య రాంబాబు, డబ్బ్యా సురేందర్,సంఘీ సంతోష్ దాసరి రాజనర్స్ పోలు కుమార్ సలాము ఉద్దీన్ రిపోర్టర్ ఖలీమ్ ప్రెస్ రిపోర్టర్ ఎండి పాషా బొలిశెట్టి రామచందర్ బొల్లం రమేష్ పెనుగొండ సమ్మయ్య పల్లె నరసింహులు, కొండిల్లా శ్రీనివాస్ పాత వీరస్వామి ముల్కల రమేష్ తదితరులు, పాల్గొన్నారు.

3లో

# నారింజ మెరుగులు

# జై హనుమాన్ పరపతి సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షునిగా పోశాల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి కేడల మల్లేశం



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలో గల రంగసాయిపేటలోని జై హనుమాన్ పరపతి సంఘం 10వ వార్షికోత్సవము, 5వ సర్వసభ్య మహాసభ కాంక్ష కన్వెన్షన్ హాల్లో 2026-28 సంవత్సరానికి నూతన కార్యనిర్వాహక వర్గమును ఎలక్షన్ కమిటీ సభ్యులు నాయిని అశోక్ మండల పరశురాములు పెసర నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులు పోశాల మల్లికార్జున్ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల రమేష్ గండ్రాతి కుమార్ ( జీకే ) ప్రధాన కార్యదర్శి కేడల మల్లేశం సహాయ కార్యదర్శి టి.వి. రఘురామ్ కోశాధికారి అనుమాండ్ల రమేష్ సహాయ కోశాధికారి నాగవెల్లి రామ్మనోహర్ ఆర్గనైజర్స్ తోట మహేందర్ సోమ అనిల్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జై హనుమాన్ పరపతి సంఘం ఏర్పడి ఈరోజు ఈరోజుకు పది సంవత్సరాలు పూర్తి చేస్తుందని గౌరవ సభ్యుల సమక్షంలో 0-50 పైసల వడ్డీకి లోన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నందుకు సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు.



# తల్లి తండ్రి లేని పిల్లలకు వాక్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం..



**ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట**

వరంగల్ నగరంలోని 28వ డివిజన్ ప్రాంతానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఉపుల సతీష్, స్రవంతి దంపతులు 4 సంవత్సరంల క్రితం బలన్మరణం చెందటంతో వారి పిల్లలైన మాస్టర్ విహాన్, మాస్టర్ విరాట్ ల చదువుల నిమిత్తం 10 వ తరగతి పూర్తి అయ్యేవరకు వాక్ ఫౌండేషన్ ద్వారా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ సోమవారం రోజున వారి కుటుంబానికి 12 వేల చొప్పున ఇద్దరు పిల్లలకు 2 చెక్కులను 24 వేల రూపాయలను వెనిశెట్టి రోహిత్ గారి 28 వ డివిజన్ కార్యాలయంలో అందించారు.వాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 500 వందల పైగా కుటుంబాలకు నెలకు 10 కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు.చేయించడం జరుగుతుందని. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లల చదువుల కొరకు ఆర్థిక సాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్ , పొట్టి శ్రీనివాస్ , వెనిశెట్టి రోహిత్ , ముంద్రటి వెంకటేశ్వర్లు , కుచన క్రాంతి , అపురూప రజనీష్ నేత, బొడ్డు రాకేష్ , అశోక్ అయ్యగారు శ్రీను, మండ్లోజు జగన్ , మరాఠీ శ్రీకాంత్, బంటి , రమేష్ మరియు 28 డివిజన్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ..

**గూడ రమేష్, ప్రత్యక్ష సాక్షి, ఇబ్రహీంపట్నం**

వార్షిక తనిఖీలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ను మెట్ పల్లి డీఎస్పీ రాములు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని, రౌడీలు, సస్పెక్ట్ షీటర్ లపై నిఘా పెట్టీ వారి వల్ల శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి సిఐ సురేష్ బాబు, ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్, మల్లాపూర్ ఎస్సై అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు విజయ డైరీ లోన్ సౌకర్యం : బొంకూరి ఐలయ్య యాదవ్

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ మండలంలోని రైతులకు విజయ పాల డైరీ లోన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు బొంకూరి ఐలయ్య యాదవ్ సోమవారం తెలిపారు. మండలంలోని రైతులకు పాడి ఆవులు, బర్ల కొనుగోలు చేసేందుకు రెండు లక్షల రూపాయలను లోన్ రూపంలో అందిస్తుందని రైతులు పాడి ఆవులు, బర్ల కొనుగోలు చేసుకుని వాటి ద్వారా వచ్చే పాలను విజయ డైరీ కి అందించి పాలకు వచ్చే డబ్బుల ద్వారా లోను చెల్లించే అవకాశం ఉంటుందని తెలిపారు.. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకొని పాల ఉత్పత్తిని పెంచేందుకు తోడ్పడు నందించాలని సూచించారు. మండలంలో ఎ గ్రామ రైతులకైనా ఈ అవకాశం వర్తిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 98499 18991 లో సంప్రదించాలన్నారు.



# ఉద్యమ కేసులో కోర్టుకు హాజరైన ఉద్యమకారులు జోరిక రమేష్ తదితరులు..

**ప్రత్యక్ష సాక్షి వరంగల్ ప్రతినిధి**

12 సంవత్సరాల క్రితం నమో దైన ఉద్యమ కేసులో హనుమకొండ కోర్టుకు హాజరైన ఉద్యమ కారులు జోరిక రమేష్ తదితరులు.సిసి నెంబర్ 3814/ 2022. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంనకు ఒక రోజు ముందు 2014 జూన్ 1వ తేదీ నాడు హనుమకొండ లో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు, ఇట్టి కేసులో భాగంగా హనుమకొండ జిల్లా 3వ ఎంఎం కోర్టులో ట్రయల్ రన్ కు తెలంగాణ ఉద్యమకారులు, గ్రేటర్ వరంగల్ మాజీ కార్పోరేటర్, బిఆర్ఎస్ నాయకులు ఎ1 జోరిక రమేష్, ఎ3 చాగంటి రమేష్ లు జడ్జి ముందు హాజరు అయ్యారు,సాక్షులను న్యాయవాదులు క్రాస్ ఎగ్జామిన్ చేశారు తదుపరి కేసు విచారణ నిమిత్తం 03 ఆగస్ట్ 2026 కి జడ్జి వాయిదా వేశారు, ఈ సందర్భంగా కోర్టు ఆవరణ లో జోరిక రమేష్ మాట్లాడుతూ ఒక జూన్ నెలలోనే ఇదే కేసులో నాలుగు సార్లు కోర్టు కి హాజరు అయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న తెలంగాణ ఉద్యమ కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చి విస్మరించింది అని అన్నారు,గత కేసీఆర్ సర్కారు లో 99శాతంకి పైగా కేసులు ఎత్తివేశారని, కొంత మంది అధికారుల నిర్లక్ష్యంతో కొన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి, వెంటనే రాష్ట్ర హోంశాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ స్పందించి ఉద్యమ కేసులు ఎత్తివేయాలి అని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన



ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కే కేశవరావు నేతృత్వం లో ఉన్న కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ అద్దంకి దయాకర్,ఎమ్మెల్సీ కోదండరాం, రాములు నాయక్, శోభన్ రెడ్డిలు కమిటీకి కాలపరిమితి లేదు అని కాలయాపన చేయ డానికి ప్రభుత్వం మొగ్గుచూపు తుంది అని, నిజంగా ఉద్యమ కారుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వచ్చే ఆగస్టు 15 వతేది స్వాతం త్ర్య దినోత్సవం నాడు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఏ హామీలు అయితే వాగ్దానం చేసిందో ఆ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు,ఉద్యమ కారుల పక్షాన లీగల్ సెల్ న్యాయవాదులు,గుర్రాల వినోద్,తండమల్ల శ్రీనివాస్, కట్కూరి చందు తదితర లాయర్లు వకాల్తా పుచ్చుకు న్నారు..


# నారింజ మెరుగులు



ఆరోగ్యానికి తాజా పండ్లే కాదు.. వాటి తొక్కలూ ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా, నారింజ తొక్కల్లో అందానికి మెరుగులద్దే సుగుణాలు ఎన్నో ఉంటాయి. చర్మ సంరక్షణలో ఎంతగానో సహకరిస్తాయి. ఇందులోని పోషకాలు.. మచ్చలు, ముడతలను తగ్గించి, చర్మాన్ని కాంతిమంతంగా మార్చడంలో అద్భుతంగా పనిచేస్తాయి. అందుకే.. నారింజ తొక్కలను ఎన్నో రకాల సౌందర్య ఉత్పత్తుల్లో వాడుతుంటారు. అయితే, ఇంట్లోనే నారింజ తొక్కలతో సహజసిద్ధమైన బ్యూటీ ప్రొడక్ట్స్‌ను తయారుచేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం నారింజ తొక్కలను నీడలో ఆరబెట్టి.. పొడి చేసుకొని గాలి చొరబడని డబ్బాలో భద్రపరచుకోవాలి. ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిని తీసుకోవాలి. దీనికి టమాటా రసం, పెరుగు, పాలు, ఆలివ్ ఆయిల్, తేనె.. వీటిలో దేన్నయినా టేబుల్ స్పూన్ కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి ఫేస్‌ప్యాక్‌లా వేసుకొని, 20-30 నిమిషాలు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేస్తే.. చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో చక్కెర, తేనె, ఆలివ్ ఆయిల్ ఒక్కో టీ స్పూన్ చొప్పున తీసుకోవాలి. వీటిని బాగా కలిపి.. ముఖానికి స్క్రబ్ చేసుకుంటే.. చర్మంపై ఉండే మృతకణాలు తొలగిపోతాయి. వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్‌ను నివారించడంలోనూ ఈ స్క్రబ్ సమర్థంగా పనిచేస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది. ఒక టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో కొద్దిగా ముల్తానీ మట్టి, చిటికెడు పసుపు, పాలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని.. పది నిమిషాల తర్వాత కడిగేయాలి. జిడ్డు తొలగిపోయి, ముఖం నిగారిస్తుంది. ముఖంపై ట్యాన్‌ను తొలగించడంలోనూ ఈ పొడి ముందుంటుంది. ఒక టేబుల్ స్పూన్ నారింజ తొక్కల పొడిలో.. ఒక టీస్పూన్ బియ్యం పిండి, రోజ్‌వాటర్‌ను కలపాలి. దీన్ని మెత్తటి పేస్ట్‌గా చేసి.. ముఖానికి మాస్క్‌లాగా అప్లయి చేసుకోవాలి. 10 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేసుకుంటే.. ముఖంపై ఉండే ట్యాన్ తొలగిపోతుంది.

# సిగకు అద్దాల సోకు!





పట్టులా మెరిసిపోయే కురులకు ధగధగలాడే అద్దాలు తోడైతే ఆ అందం ఎంత బాగుంటుందో అంటూ ఫ్యాషనిస్టులు చేసిన ఓ ఆలోచన అమ్మాయి సిగను తళుక్కుమనేలా చేసింది! అందుకే ఇప్పుడు మిర్రర్ బన్, మిర్రర్ హెయిర్ క్లిప్, హెయిర్ పిన్‌లు మార్కెట్లో సందడి చేస్తున్నాయి.

అసలైన అద్దాలు పొదిగిన ఈ యాక్సెసరీలు రకరకాల వెరైటీల్లో రూపొందుతున్నాయి. జడ విరబోసి, అందులోని కొన్ని వెంట్రుకలను కలుపుతూ పెట్టుకునే క్లిప్పులకు అద్దాలు, దారాలతో వర్క్ చేసి వస్తున్నవి ఒక మోడల్ అయితే, తల మీద కిరీటం పెట్టినట్టు వరుసగా అద్దాలను అమర్చి చేస్తున్నవి మరో మోడల్. పూర్తి కొప్పు వేసుకునేవారి కోసం బన్ మొత్తం పూసలు, పువ్వులతో మిర్రర్ వర్క్ చేసి వచ్చే వాటితో పాటు, క్యాజువల్‌గా ఫ్యాషన్‌గా సిగను చుట్టినా ఓ అద్దపు పిన్ను పెట్టుకునే వీలుండే వాటిదాకా ఇందులో ఎన్నెన్నో వెరైటీలు తయారవుతున్నాయి. అసలే తళుకుల్ని ఇష్టపడే అమ్మాయిలు చమక్కుమనే అద్దాల యాక్సెసరీలకు తమ ఫ్యాషన్ పెట్టెలో చోటివ్వకుండా ఉంటారా!

# కనుబొమలు చెప్పే రహస్యం



కనుబొమలు.. ముఖారవిందాన్ని మరో మెట్టు ఎక్కిస్తాయి. అందుకే, చాలామంది అందంగా కనిపించడానికి వీటిని పొందికగా తీర్చిదిద్దుకుంటారు. అయితే, కనుబొమలు.. ఆరోగ్య రహస్యాలనూ బయటపెడతాయని నిపుణులు అంటున్నారు. వెంట్రుకల మందం, పొడవుతోపాటు వాటి బలాన్ని బట్టి, మనిషి ఆరోగ్యాన్ని అంచనావేయొచ్చని అంటున్నారు. కనుబొమలు చాలా నెమ్మదిగా పెరుగుతాయి. కాబట్టి, అవి శరీరంలోని అంతర్లీన ఆరోగ్య సమస్యలను బహిర్గతం చేస్తాయట. వాటిలో మార్పులను జాగ్రత్తగా గమనిస్తే.. పలు సమస్యలను ముందే గుర్తించొచ్చని చెబుతున్నారు. కనుబొమలు సన్నబడటం, చిన్నగా, పెళుసుగా మారడం అనేది.. పోషకాహార లోపానికి సంకేతం కావచ్చు. ఆరోగ్యకరమైన వెంట్రుకల పెరుగుదలకు బయోటిన్, ఐరన్, జింక్, విటమిన్ డితోపాటు ప్రొటీన్ లాంటి పోషకాలు ఎంతో అవసరం. ఇవి లేకపోతే.. వెంట్రుకలు బలహీనపడటం, రాలిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. పోషకాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా.. వెంట్రుకలు తిరిగి ఆరోగ్యంగా పెరగడానికి అవకాశం ఉంటుంది. హైపర్ థైరాయిడిజం ఉన్నట్లయితే.. వెంట్రుకలు పెళుసుగా మారి, ఇట్టే రాలిపోతుంటాయి. ఈ విషయాన్ని జర్నల్ ఆఫ్ క్లినికల్ అండ్ ట్రాన్స్‌లేషన్ ఎండోక్రినాలజీలో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది. నియంత్రించలేని హైపోథైరాయిడిజం.. గణనీయమైన వెంట్రుకల నష్టానికి కారణమవుతుందని తేల్చింది. థైరాయిడ్‌కు సరైన చికిత్సతో హార్మోన్ల సమతుల్యతను పునరుద్ధరించొచ్చు. ఫలితంగా కనుబొమలు కూడా మళ్లీ పెరిగే అవకాశం ఉంటుంది. మెనోపాజ్ సమయంలో హార్మోన్లలో వచ్చే మార్పులు.. కనుబొమల సాంద్రత, పెరుగుదలపై ప్రభావం చూపుతాయి. అలసట, బరువులో హెచ్చుతగ్గులు, మానసిక స్థితిలో మార్పులు సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. థైరాయిడ్, హార్మోన్ల సమస్యలపై వైద్యులను సంప్రదించడం మంచిది. కనుబొమలు రాలుతున్నాయంటే.. దీర్ఘకాలిక ఒత్తిడి, ఆటో ఇమ్యూన్ పరిస్థితులు కావొచ్చు. 'అలోపేసియా అరేటా' అనే ఆటో ఇమ్యూన్ డిసీజ్.. వెంట్రుకల కుదుళ్లపై దాడి చేస్తుంది. ఫలితంగా వెంట్రుకలు రాలిపోతాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధులు, హార్మోన్ల సమస్యలు.. వెంట్రుకలు, కనుబొమలపై ప్రభావం చూపుతాయని జర్నల్ ఆఫ్ డెర్మటాలజీ అండ్ క్లినికల్ రీసెర్చ్‌లో ప్రచురితమైన ఓ సమీక్ష వెల్లడించింది.


# తాజాగా ట్రై చేయండి



చాలా మంది బిజీ లైఫ్‌లో పడిపోయి ఏ రోజుకారోజు తినాల్సిన తాజా కూరగాయలు, పండ్లను వారానికి సరిపడా తీసుకొచ్చి ఫ్రిజ్‌లో నిల్వచేసుకుంటున్నారు. ఎంత ఫ్రిజ్‌లో స్టోర్ చేసినా వారం తిరిగేసరికి అవి తాజాదనం కోల్పోతాయి.

కొంతమంది కూరగాయలు తీసుకురాగానే అన్నింటినీ ఒకే ట్రేలో వేసి స్టోర్ చేస్తుంటారు. దీనివల్ల త్వరగా పాడైపోవడం ఖాయం. అలాకాకుండా ఎక్కువ రోజులపాటు కూరగాయలు పాడవకుండా తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్‌ను పాటిస్తే సరిపోతుంది. ఐస్ క్యూబ్ ట్రేడ్: నెలల తరబడి కూరగాయలు తాజాగా ఉండాలంటే.. వాటిని కట్ చేసి ఐస్ ట్రేలో వేసి నూనె, నీరు వేసి ఫ్రీజ్ చేయండి. వీటిని మీరు కావాలనుకున్నప్పుడు డైరెక్ట్ గా వంటల్లో వేయండి. అయితే, నూనె వేసి ఫ్రీజ్ చేసినప్పుడు వంటల్లో వేసే నూనె ఎకువగా వేయకుండా జాగ్రత్తపడాలి. దీంతో ఆయిల్ ఎకువగా ఉండకుండా రుచికరంగా ఉంటుంది. తడిపిపెట్టి: కొత్తిమీర, మెంతి, పుదీనా తదితర ఆకుకూరలు నిల్వ చేయడానికి వాటి చుట్టూ పేపర్ టవల్‌ని తడిపి చుట్టండి. లేదంటే ఓ అంగుళం నీరు ఉన్న గ్లాసులో నిలువుగా పెట్టి స్టోర్ చేయండి. దీనివల్ల అవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కంటెయినర్స్‌లో: ఎక్కువ మొత్తంలో తీసుకునే ఆహారపదార్థాలు చాలా రోజులు నిల్వచేయాలంటే గాలి చొరబడని కంటెయినర్స్‌లో భద్రపరచాలి. ఎయిర్ కంటెయినర్స్‌లో బెర్రీస్, టమాటలు, పుట్టగొడుగులు, మసాలా దినుసులను స్టోర్ చేస్తే.. అవి చాలాకాలం మన్నుతాయి.


# యాప్స్‌తో అపాయం



ఆధునిక సాంకేతిక అన్నిరంగాల్లోనూ ఆధిపత్యం చెలాయిస్తున్నది. ప్రతి పనిలోనూ ఏదో ఒకరకంగా ఉపయోగపడుతున్నది. ముఖ్యంగా.. పిల్లల చదువులు, వినోదంతోపాటు సామాజిక కార్యకలాపాల్లోనూ 'స్మార్ట్ గ్యాడ్జెట్స్'పైనే ఆధారపడాల్సి వస్తున్నది. అదే సమయంలో.. ఈ డిజిటల్ విప్లవం పిల్లల సైబర్ భద్రతను ప్రమాదంలో పడేస్తున్నది. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, అవగాహనలేమి.. ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. ప్రస్తుత డిజిటల్ యుగంలో పాఠశాలల్లోని పిల్లలకు అనేక యాప్‌లు అనివార్యమయ్యాయి. కానీ, అనుమతులను సరిగ్గా నిర్వహించకుంటే.. అవి వారి గోప్యతకు భంగం కలిగించడంతోపాటు భద్రతాపరమైన చిక్కులు తెస్తాయి. అనవసరమైన అనుమతులు డేటా ట్రాకింగ్, లక్ష్య ప్రకటనల కోసం ఉపయోగించే అవకాశం ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అవి వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికీ దారితీయవచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది మనదేశంలో పిల్లలపై సైబర్ నేరాలలో 32 శాతం పెరుగుదల కనిపించిందని ఓ అధ్యయనంలో తేలింది కూడా. ఇందుకు ప్రధాన కారణం.. మొబైల్ యాప్‌లలో తెలియకుండా ఇచ్చే అనుమతులేనని అధ్యయనకారులు చెప్పుకొచ్చారు. కాబట్టి, పిల్లలు యాప్‌లను ఉపయోగించడానికి ముందు.. తల్లిదండ్రులు వాటిని సమీక్షించడం చాలా ముఖ్యమని అంటున్నారు. ఇందుకు సంబంధించి పలు సూచనలు అందిస్తున్నారు.

పిల్లల ట్యాబ్, ల్యాప్‌టాప్‌లోని యాప్స్‌లపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పకుండా ఉండాలి. ప్రముఖ డెవలపర్ సంస్థలు రూపొందించిన యాప్స్‌ను ఎంచుకోవాలి.లొకేషన్, కెమెరా, మైక్రోఫోన్, మీడియా ఫైల్స్ లాంటి సున్నితమైన విషయాల్లో యాక్సెస్ ఇవ్వకూడదు. అవసరమైతే తప్ప లొకేషన్ షేరింగ్‌ను ఎల్లప్పుడూ నిలిపివేయాలి. స్పష్టమైన కారణం లేకపోతే ఫొటోలు, వీడియో ఫైల్స్‌కు యాక్సెస్ ఇవ్వకపోవడమే మంచిది. ఆన్‌లైన్ భద్రతకు సంబంధించిన విషయాలపై పిల్లలతో చర్చించాలి. తద్వారా పిల్లలు అనుమానాస్పద సందేశాన్ని గుర్తించగలరు. వారి వ్యక్తిగత సమాచారాన్ని దాచిపెట్టడంపై అవగాహనతో ఉంటారు. వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పంచుకోవడం వల్ల కలిగే ప్రమాదాల గురించి పిల్లలకు బోధించాలి. చివరగా.. ఇప్పుడున్న పరిస్థితుల్లో పిల్లల్ని డిజిటల్ సాధనాలకు దూరం చేయడం దాదాపు అసాధ్యమే! కాబట్టి, వారు సాంకేతికతను సురక్షితంగా, తెలివిగా ఉపయోగిస్తున్నారని నిర్ధారించుకోవడం ముఖ్యం. ఇందుకోసం కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉన్నది.

# గ్లూకోజ్‌పై వర్కవుట్ చేద్దాం



రక్తంలోని చక్కెరల స్థాయి ప్రతిరోజూ తగ్గుతూ, పెరుగుతూ ఉంటుంది. ఏవైనా ఆరోగ్య సమస్యలు, ఇన్సులిన్ నిరోధకత, డయాబెటిస్ ఉంటే రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ అదుపు తప్పుతుంది. ఇది ఇతర ఇబ్బందులకు దారితీస్తుంది. ఇలాంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నవాళ్లు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించుకునేందుకు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మెరుగైన ఫలితాలుంటాయి. ముఖ్యంగా భోజనం తర్వాత రక్తంలోకి గ్లూకోజ్ చేరుతుంది. ఈ గ్లూకోజ్ అధిక స్థాయిలో ఉండకుండా.. తిన్న తర్వాత రెండు నుంచి అయిదు నిమిషాలపాటు నడవడం అలవాటు చేసుకోవాలి. ఇలా ఎన్నిసార్లు తింటే అన్నిసార్లు నడవడం వల్ల అప్పటికే రక్తంలో ఉన్న కొంత గ్లూకోజ్ ఖర్చయిపోతుంది. కాబట్టి రక్తంలో అసాధారణ స్థాయిలో గ్లూకోజ్ చేరదు. ఇది ఆరోగ్య సమస్యలు ఉన్నవాళ్లే కాదు ఆరోగ్యవంతులు కూడా పాటించాల్సిన నియమం. ఇక డయాబెటిస్, బ్లడ్‌షుగర్ అధికంగా ఉండేవాళ్లు వ్యాయామాలు కచ్చితంగా చేయాల్సిందే. వ్యాయమానికి, రక్తంలో చక్కెర స్థాయి, ఇన్సులిన్స్ నిరోధకతకు ఉన్న సంబంధాన్ని తెలుసుకునేందుకు అధ్యయనం చేసిన పరిశోధకులు ఒక ఆసక్తికరమైన మార్పుని గుర్తించారు. ఉదయం వ్యాయామం చేసినవాళ్లలో కంటే మధ్యాహ్నం, సాయంత్రం వ్యాయామం చేసినవాళ్లలో ఇన్సులిన్ రెసిస్టెంట్ సమస్య తగ్గినట్టుగా గుర్తించారు. ఉదయం చేసిన వ్యాయామం వల్ల ప్రయోజనాలు ఉంటాయి. కానీ మధ్యాహ్నం, సాయంత్రం చేసేవి మరింత ప్రభావం చూపుతాయి. ఇలా రక్తంలో చక్కెర నియంత్రణ కోసం సాధారణ వ్యాయామాలు ఎంచుకున్నవాళ్లు వారంలో 150 నుంచి 300 నిమిషాలు వ్యాయామం చేయాలని, కష్టతరమైన వర్కవుట్స్ చేసేవాళు వారంలో 75 నుంచి 150 నిమిషాలు వ్యాయామం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగైన స్థితిలో ఉంచుకోవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో
# నిత్యావసర వస్తువుల పంపిణీ..




**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**

మందమర్రి బోడ సారయ్య వృత్తిరీత్యా ప్లంబింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల అనారోగ్య కారణంగా కిడ్నీ శస్త్రచికిత్స చేయించుకోవాల్సి రావడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో అవసరమైన మందులు,నిత్యావసర వస్తువులు కూడా సమకూర్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ దృష్టికి తీసుకురావడంతో సొసైటీ సభ్యులు వెంటనే స్పందించారు. అనంతరం మార్తా లావణ్య ను సంప్రదించి పరిస్థితిని వివరించగా,ఆమె తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించాలని ముందుకు వచ్చి, బోడ సారయ్య కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందజేశారు.

ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్ మాట్లాడుతూ బోడ సారయ్య కుటుంబానికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మీ పరిసరాల్లో ఎవరైనా ఆపదలో ఉన్నా లేదా సహాయం అవసరమైనా మాకు తెలియజేయండి. మా వంతు సహాయాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాం వారు అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించి తన పుట్టినరోజును సమాజ సేవకు అంకితం చేసిన మార్తా లావణ్య కు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజ్ కుమార్, కార్యదర్శి గాండ్ల సంజీవ్ ,మండల అధ్యక్షుడు సకినాల శంకర్,ఎండి జావిద్ ఖాన్, పాషా, మామిడి అజయ్, పృథ్వి తదితరులు, పాల్గొన్నారు.


# అరుదైన ఘనత సాధించిన
# తెలుగు ట్రావెలర్ హరీష్‌కు పలువురు ఘన స్వాగతం

**పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి**




మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి శాంతిఖని గనిలో పంపు ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న తెలుగు ట్రావెలర్ హరీష్ అఖిల భారత బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసి స్వగ్రామానికి చేరుకున్నారు. హీరో హెచ్ఎఫ్ డీలక్స్ (టీఎస్19ఎ5632) మోటార్‌సైకిల్‌పై సుమారు 100 రోజుల్లో 25 వేల కిలోమీటర్లకు పైగా ప్రయాణించి దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక,పర్యాటక ప్రాంతాలను సందర్శించడం విశేషం. యాత్రలో భాగంగా దేశంలోని నాలుగు చార్‌ధామ్‌లు,12 జ్యోతిర్లింగాలు,18 శక్తిపీఠాలను దర్శించిన హరీష్, అనేక చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వారసత్వ ప్రాంతాలు, ప్రకృతి అందాలను సందర్శించారు. భారతదేశ వైవిధ్యం,సంస్కృతి, ఆధ్యాత్మిక సంపద, పర్యాటక విశేషాలను ప్రజలకు చేరవేయాలనే లక్ష్యంతో తన తెలుగు ట్రావెలర్ హరీష్ యూట్యూబ్ ఛానల్ ద్వారా యాత్ర విశేషాలను నిరంతరం ప్రజలతో పంచుకున్నారు. సాధారణ మోటార్ సైకిల్‌పై దేశవ్యాప్తంగా వేల కిలోమీటర్లు ప్రయాణించి ఈ అరుదైన యాత్రను విజయవంతంగా పూర్తి చేయడం పట్ల స్థానికులు ప్రశంసలు హర్షిస్తున్నారు. యువతలో దేశాన్ని స్వయంగా సందర్శించి తెలుసుకోవాలనే ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సంకల్పం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే సందేశాన్ని హరీష్ తన యాత్ర ద్వారా చాటిచెప్పారు. స్వగ్రామమైన మందమర్రికి చేరుకున్న హరీష్‌కు స్థానిక ప్రజలు, అభిమానులు, స్నేహితులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆయన సాధించిన ఈ విశిష్ట ఘనతపై పలువురు ప్రజాప్రతినిధులు, సింగరేణి కార్మికులు, ప్రయాణికులు, సామాజికవేత్తలుఅభినందనలు తెలియజేస్తూ, మందమర్రికి మంచి గుర్తింపు తీసుకొచ్చిన హరీష్ మరెన్నో విజయాలు సాధించాలని పలువురు ఆకాంక్షించారు.

# కోరుట్ల ఆర్టీఏ ఆఫీస్ సొంత భవన నిర్మాణానికి
# నిధులివ్వాలని మంత్రి పొన్నంని కోరిన కాంగ్రెస్ నేత జువ్వాడి



**(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)**

కోరుట్ల నియోజకవర్గ కేంద్రం కోరుట్ల పట్టణంలో ఆర్టీఏ కార్యాలయ సొంత భవన నిర్మాణానికి నిధులివ్వాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణశీలో రవాణా శాఖ అధికారి కార్యాలయం సొంత భవన నిర్మాణం కోసం నిధులు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సోమవారం కలిసినట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పని చేసిన జువ్వాడి రత్నాకర్ రావు హయాంలో కోరుట్లకు ఆర్టీఏ ఆఫీస్ మంజూరైశీదని నేటి వరకు సొంత భవనం లేక పోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నిధులు మంజూరు చేయాలని రవాణా శాఖ అధికారి కార్యాలయం నిర్మాణం కోసం రెవెన్యూ శాఖ నుండి రవాణా శాఖకు 5ఎకరాల స్థలం స్వాధీనం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన అనుమతి పత్రాలు మంత్రికి కృష్ణారావు అందజేశారు. ఆర్టీఏ కార్యాలయ నిర్మాణం కోసం నిధుల ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు. కృష్ణారావు వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాజీలేని పోరాటాల ద్వారానే ఓబిసి హక్కులు సాధ్యం
## రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య
## ఢిల్లీ ధర్నాలో పెద్దపెల్లి శ్రేణులు





**ప్రత్యక్ష సాక్షి , సుల్తాబాద్**

ఓబీసీల హక్కుల సాధనకై రాజీలేని పోరాటం చేస్తానని చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు సాధించేవరకు దేశవ్యాప్త ఉద్యమం చేపడుతానని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు సోమవారం ఢిల్లీ అంబేద్కర్ భవన్లో జరిగినసమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు

బీసీల హక్కుల సాధనలో భాగంగా కేంద్ర క్యాబినెట్లో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు ఒత్తిడి పెంచుతున్నట్లు ఆర్ కృష్ణయ్య వెల్లడించారు, జనాభాలో 60 శాతం ఉన్న ఓబీసీలకు కేంద్ర మంత్రివర్గంలో ప్రత్యేక శాఖ లేకపోవడం వల్ల సమస్యలు పరిష్కరించబడడం లేదని ఆయన ఆవేదన చెందారు, పార్లమెంటు ద్వారానే హక్కుల సాధనకై పోరాటాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు బలమైన ప్రజా ఉద్యమాలకు ప్రభుత్వాలు తల వంచుతాయని పేర్కొన్నారు, దేశ జనగణలో బీసీల కుల గణన సేకరించాలని తమ డిమాండ్కు ప్రధాని నరేంద్ర మోడీ సానుకూలంగా ఉన్నాడని పేర్కొన్నారు, ఓ బీసీల లెక్కలు వెల్లడైనప్పుడే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు,ఢిల్లీ కేంద్రంగా అంబేద్కర్ భవన్లో జరిగిన ఈ సమావేశానికి పెద్దపెల్లి జిల్లా నుండి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ తో పాటు సంపత్ , రమేష్ ,అశోక్ , సతీష్ ,లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసించండి..
## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను పట్టించుకోకుండా,పూర్తిగా మొండి వైఖరిని ప్రదర్శిస్తోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం, తన అహంకార పూరిత నిర్ణయాలతో దేశాన్ని తప్పు దారి పట్టిస్తోందని, ప్రజల గొంతుకను అణచివేయాలని చూస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా వ్యతిరేకిం చాలని ఆయన పిలుపునిచ్చా రు.?సోమవారం బాలసముద్రం లోని సిపిఐ జిల్లా కార్యాలయం లో అశోక్ స్టాలిన్ అధ్యక్షతన సీపీఐ హనుమ కొండ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాతీయ రాజకీయ పరిస్థితు లను వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృ త్వంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు,తప్పుడు ప్రాధాన్య తల వల్లనే నిరుద్యోగం, ధరలు విపరీతంగా పెరిగాయని విమర్శించారు.?నేడు అవినీతి, అసమర్థ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ యువతరం గళం విప్పుతున్నదని, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ రోజుల తరబడి విద్యార్థి, యువకుల ఆందోళనే ఇందుకు నిదర్శనం అని అన్నారు. అయోధ్య రామ మందిరంలో పెద్ద ఎత్తున రామ భక్తుల కానుకల చోరీ జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకో లేదని, కుంభకోణం బయట పడినా నిందితులను రక్షించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.

దేవాలయములో దోపిడీకి బిజెపి బాధ్యత వహించాలన్నారు. హిందూ త్వం పేరు చెప్పి ఆలయ సంపద దోపిడీ చేశారని, బీజేపీ నాయకులు దీనిపై సమాధా నము చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ?ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్ర లు, సెప్టెంబరు 1న 'ఛలో ఢిల్లీ',?కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ అన్ని జిల్లాల్లో పాదయాత్రలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఆగస్టు 6 నుండి 14 వరకు ప్రత్యేకంగా పలు నియోజక వర్గాల్లో పాదయాత్రలు జరుగుతాయని, సెప్టెంబర్ 1న 'ఛలో ఢిల్లీ' కార్యక్రమానికి పిలుపునిచ్చి నట్లు వెల్లడించారు. శ్రేణులన్నీ సమన్వయంతో ఈ కార్యక్ర మాలను విజయవంతం చేసి, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానా లను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపుని చ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్,రాష్ట్ర సమితి సభ్యులు మండ సద లక్ష్మి, శిరబోయిన కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో ఉబర్ బైక్ సేవలు, నగరానికి విస్తరణ..
## బైక్ ఉబర్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు







**సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

ప్రముఖ క్యాబ్ సంస్థ ఉబర్, తెలంగాణలోని వరంగల్‌లో తన సేవలను ప్రారంభించింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. సోమవారం ఉబర్ బైక్ సేవలను ప్రారంభించారు. వరంగల్‌లో తొలుత ఆటో, కార్ బుక్కింగ్‌ను అందుబాటులోకి తేగా..ఈ మైలురాయి దాటి ఉబర్ బైక్ సేవలను అందు బాటులోకి రావడం సంతోష మన్నారు. గత కొన్ని రోజులుగా ఎమ్మెల్యే నాగరాజు ,బండి చైతన్య రెడ్డి, ఉబర్ ప్రతినిధు లతో సంప్రదింపులు జరపగా వారి ఆదేశాల మేరకు ఉబర్ బైక్ సేవలు సోమవారం వరంగల్ నగరంలో అందు బాటులోకి తీసుకొచ్చారు. శరవేగంగా అభివృద్ధి చెందు తున్న వరంగల్ నగరంలో ఈ ఉబర్ బైక్ సేవలు అందుబాటు లోకి రావడాని స్వాగతించారు..

మూడు అర్బన్ నగరాలైన కాజీపేట, హన్మకొండ, వరంగల్ మధ్య సమర్థవంతమైన కనెక్టివిటీని పెంచడంలో ప్రభుత్వ, ప్రైవేట్ సహకారాలు చాలా దోహదపడతాయని తెలిపారు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయానికి తొలి, చివరి మైలు కనెక్టివిటీని అందిస్తుం దన్నారు. ఉబర్ బైక్ సేవలను అందిస్తున్న తొలుత 20 మంది బైక్ రైడర్స్ కి హెల్మెంట్లను అందజేశారు. ఇందులో భాగంగా నియోజక వర్గ ప్రజా సేవలో నిత్యం రోడ్డుపై ప్రయాణిస్తున్న తన సిబ్బందికి సైతం హెల్మెంట్లను అందేశారు. వరంగల్ అభివృద్ధిలో భాగ స్వామ్యమవుతున్న ఉబర్ బృందానికి విజయాలు కలగాలని ఆకాంక్షించారు. వరంగల్ నివాసితుల కోసం బైక్ రైడింగ్ సేవను ప్రారంభించి నందుకు ఉబర్ ప్రతినిధులకు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉబర్ బెంగుళూ రు ప్రతినిధులు గీతు నిత్యా నందన్,రాయుడు వేణుశ్రీ తేజ,వరంగల్ ఉబర్ ప్రతినిధులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ధర్మపురి స్వరూప పదవి
# దుర్వినియోగం చేస్తున్నారని కలెక్టర్‌కి దీపిక వినతి..

**డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్**

మెట్‌పల్లి జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ కి మెట్‌పల్లి ఏడో వార్డుకు చెందిన ధ్యావరశెట్టి దీపిక వినతిపత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ 7 వార్డులో కౌన్సిలర్ గా గెలుపొందిన ధర్మపురి స్వరూప భర్త ధర్మపురి వేణుగోపాల్ మా యందు కక్ష పూర్తి చర్యలు చేపట్టుతూ పదవి దుర్వినియోగం చేస్తున్నారని ఇబ్బంది చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు నేను గతంలో ఇంటి నిర్మాణం చేసుకున్నానని సొంతంగా డ్రైనేజీ నిర్మాణం చేసుకున్నానని కానీ క్షత్రియ స్థాయిలో ఇలాంటి విచారణ చేయకుండా నోటీసు జారీ చేశారని పోలీస్ స్టేషన్లో మాపై ఫిర్యాదు కూడా చేశారని ఇది వ్యక్తిగత



కక్షతో చేస్తున్న పని అని వారిపై తగిన చర్య తీసుకోవాలని కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షుడిగా మారిపల్లి మాధవి నియామకం..



**సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్**

తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలిగా మారిపల్లి మాధవి నియమితులయ్యారు. ఈ మేరకు సంస్థ ఫౌండర్ కల్వకుంట్ల కవిత సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం, ఆత్మగౌరవ పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్న జాగృతి, బతుకమ్మ పండుగను విశ్వవ్యాప్తం చేయడంలో కీలక పాత్ర పోషించింది. గత రెండు దశాబ్దాలుగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలిగా ఉన్న కవిత ఇకపై ఫౌండర్ చైర్పర్సన్‌గా కొనసాగుతారు. నూతన అధ్యక్షురాలి సారథ్యంలో సంస్థ తన లక్ష్యాల వైపు మరింత బలంగా పయనిస్తుందని కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

# సుల్తానాబాద్ సబ్ రిజిస్టర్ శ్రీరామ్‌ను సన్మానించిన సాయి కిరణ్..

**ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్**

సుల్తానాబాద్ నూతన సబ్ రిజిస్టార్ అధికారిగా శ్రీరామ్ బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భం గా సోమవారం ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మర్యాదపూర్వకంగా సబ్ రిస్టార్ కు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు,



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com